APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్ 2లో..




తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా 2లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 29 - 04 - 2025 | సంపుటి : 15 | సంచిక : 268 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట



- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

**శ్రీనగర్- నీలగిరివార్త :**

ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరో వైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతాదళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి

మిగతా 2లో..

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

- కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు
- మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ



**శ్రీనగర్- నీలగిరివార్త :**

పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్రదాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్రదాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా

మిగతా 2లో..



## భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

- డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం
- పహల్గామ్ దాడిపై బిబిసి వార్తకు కూడా ఖండన

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మత పరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయంలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు

మిగతా 2లో..



## బీఆర్ఎస్ సభ సక్సెస్!

- కేటీఆర్ ట్వీట్ వైరల్
- కేసీఆర్ మీద అచంచల విశ్వాసాన్ని చూపించిన ప్రజలకు ధన్యవాదాలు

2లో..



## ఎల్కతుర్తి సభ బాహుబలి లాంటి సభ

- కేసీఆర్‌పై ప్రజలకు అచంచల విశ్వాసం
- సభ విజయవంతం కోసం కృషిచేసిన వారికీ కృతజ్ఞతలు
- కెసిఆర్ లాంటి చరిష్మా ఉన్న లీడర్ తెలంగాణలో ఇంకొకరు లేరు.
- సభలో రేవంత్ రెడ్డి పేరు ఎత్తలేదని అన్నం తినడం లేదట
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ దాసోజు ఘాటు విమర్శలు

2లో..



## తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

- గ్రూప్-1 పిటిషనర్లకు 20వేల జరిమానా

2లో..

# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి

మిగతా 2లో..

# సిఎస్‌గా రామకృష్ణారావు

- సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్
- హెచ్‌ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి నియామకం



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ-జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన

మిగతా 2లో..


## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉప లోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా

మిగతా 2లో..



# పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

- రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచెకట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతిభవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు



మిగతా 2లో..

# ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

- ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయి
- విట్ కాలేజీ క్యాంపస్‌లో చంద్రబాబు ప్రసంగం

**అమరావతి- నీలగిరివార్త :**

తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్య పోయారని, ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్స్ రాబోతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీ పూర్తి చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు. స్టార్టప్ కంపెనీల కోసం వి-లాంచ్ పాడ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. అమరావతిలోని విట్ వర్సిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారన్నారు. మే 2న ప్రధానమంత్రి మోదీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్టు కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్లు వస్తున్నాయి. మీరు ఉద్యగంలో సంతృప్తి చెందవద్దు.. కొత్త సంస్థలు స్థాపించండి. సిలికాన్ వ్యాలీలో కంపెనీల సీఈవోలంతా తెలుగోళ్లు, భారతీయులే. తీవ్రవాదం సమస్యలు భారత్‌ను ఏమీ చేయలేవు' అని చంద్రబాబు అన్నారు. వచ్చే నెల 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు. ప్రధాని రాక కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం.. లక్షలాదిగా రైతులు, ప్రజలు తరలి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. సెక్రటేరియట్ వెనుక స్థలంలో అతిపెద్దసభ ఏర్పాటు చేస్తున్నారు.. ఆ ఏర్పాట్లపై సీఎం



మిగతా 2లో..

## రేవంత్‌కు కెసిఆర్ అండదండలు

- ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు



రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు.

2లో..

## బీఆర్ఎస్ సభ అట్టర్ ఫ్లాప్

- ఎక్కడా కానరాని మహిళలు
- కెసిఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



బిఆర్ఎస్ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు.

2లో..

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

- పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి



ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

2లో..

## తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

- గ్రూప్-1 పిటిషనర్లకు 20వేల జరిమానా

**హైదరాబాద్- నీలగిరివార్త :** గ్రూప్-1 పై పిటిషన దాఖలు చేసిన పలువురికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అంతేగాకుండా జరిమానా కూడా విధించింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీ-జీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు చోటు- చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

**హైదరాబాద్- నీలగిరివార్త :** పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

## నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. 'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు.

## భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

మొదటి పేజీ తరువాయి

సోమవారం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22వ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వ శాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్, జిఎన్ఎన్, ఉజెయిన్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు. పహల్గామ్‌లో ఇటీవలి భీకర ఉగ్ర దాడికి సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బిబిసి ప్రచురించిన ఒక కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ దాడిని 'తీవ్ర వాదుల దాడి'గా అభివర్ణించడాన్ని కేంద్రం ఆక్షేపిస్తూ, బిబిసి పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించింది. విదేశాంగ శాఖ ఈ మేరకు బిబిసి భారత్ విభాగం అధిపతి జాకీ మార్టిన్‌కు లేఖ రాసింది. 'కాశ్మీర్‌లో దాడి తరువాత భార తీయులకు వీసాలనే పాకిస్తాన్ రద్దు చేసింది' అనే శీర్షికతో బిబిసి ప్రచురించిన కథనంలో పహల్గామ్ ఘటనను ఉగ్రవాద చర్యగా పేర్కొనడానికి బదులు 'మిలి టెంట్ దాడి' అని ప్రస్తావించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్- నీలగిరివార్త :** బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

## రేవంత్‌కు కెసిఆర్ అండదండలు

### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు.

# ఎల్కతుర్తి సభ బాహుబలి లాంటి సభ

- కేసీఆర్‌పై ప్రజలకు అచంచల విశ్వాసం
- ఎండలు సైతం లెక్క చేయకుండా సభకు తరలివచ్చిన ప్రజలు
- సభ విజయవంతం కోసం కృషిచేసిన వారందరికీ కృతజ్ఞతలు
- గత సభలు అన్నింటినీ తలదన్నేలా ఎల్కతుర్తిలో సభ నిర్వహణ
- కెసిఆర్ లాంటి చరిష్మా ఉన్న లీడర్ తెలంగాణలో ఇంకొకరు లేరు.
- టిప్పర్లు, లారీలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన పోలీసులు
- సభ పక్కన లాఠీఛార్జ్ రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు నిదర్శనం
- సభలో రేవంత్ రెడ్డి పేరు ఎత్తలేదని అన్నం తినడం లేదంట
- నలుగురు మంత్రులని బిఆర్ఎస్‌పై పురిగొల్పిన రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ దాసోజు ఘాటు విమర్శలు



**హైదరాబాద్ - నీలగిరివార్త :**

ఎల్కతుర్తి బీఆర్ఎస్ రజతోత్సవ సభ కాంగ్రెస్ పార్టీకి కేవలం ట్రైలర్ మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సభ రేవంత్ పాలనపై రెఫరెండం లాంటిదేనని అన్నారు. ఈ సభ బాహుబలి లాంటి సభ అని అభివర్ణించారు. కేసీఆర్‌పై ప్రజల్లో ఉన్న అచంచల విశ్వాసానికి సభకు హాజరైన ప్రజానీకమే సాక్ష్యమన్నారు. కెసిఆర్ లాంటి చరిష్మా ఉన్న లీడర్ తెలంగాణలో ఇంకొకరు లేరని అన్నారు. టిప్పర్లు, లారీలతో పోలీసులతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని ప్రభుత్వంపై మండిపడ్డారు. సభ పక్కన లాఠీఛార్జ్ రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలు రేవంత్ వైపు లేరు కేసీఆర్ వైపే ఉన్నారని రుజువైందన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. 'బ్రిటీష్ వాళ్లు దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చారని వాళ్ళని పొగడతామా ?తెలంగాణ యూపీఏ ప్రభుత్వం ఇచ్చింది. అయినంత మాత్రానా తెలంగాణ కు కాంగ్రెస్ చేసిన పాపాలు మాయమవుతాయా ?. కాంగ్రెస్ తెలంగాణకు విలన్ నెంబర్ వన్ అని కేసీఆర్ అనడంలో తప్పేమి లేదు. మంత్రులు ఇష్టారాజ్యంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. బీఆర్ఎస్ సభ సక్సెస్ తర్వాత వాళ్ళు ఏం మాట్లాడుతన్నారో వారికి తెలియడం లేదు. రేవంత్ సిద్ధం చేసుకున్న స్క్రిప్ట్‌ను మంత్రులు మాట్లాడారు. కేసీఆర్ తన పేరు తీసుకోలేదని రేవంత్ అలిగి ఆదివారం రాత్రి అన్నం తినకుండానే పడుకున్నాడట. రానున్న మూడున్నర సంవత్సరాలలో బిఆర్ఎస్ మీ భరతం పడుతుంది. మీరు కేసీఆర్‌పైన విమర్శ చేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆరు గ్యారంటీలను వంద రోజులలో పూర్తి చేస్తామని చెప్పిన సీఎం, మంత్రులు అంబేద్కర్ విగ్రహం దగ్గర చెంపలేసుకుంటారా.. ? ఒక్క గ్యారెంటీ అయినా రాష్ట్రంలో అమలు చేస్తున్నారా? ఉచిత బస్సు అని పెట్టి బస్సుల సంఖ్య తగ్గించారు. అంబేద్కర్ రాజ్యాంగం తెలంగాణలో నడుస్తుంది కాబట్టి అడిగే హక్కు అందరికీ ఉంది. అడిగే హక్కు మాకు లేదంటే మీరు ఏమైనా పైనుంచి ఊడిపడ్డారా? తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుందా లేక అనుముల రాజ్యాంగం నడుస్తుందా? మాజీ నక్సలైట్, రాష్ట్ర మంత్రి సీతక్క, నక్సలైట్ల హక్కుల కోసం, ధర్మం కోసం మాట్లాడిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు చెప్పాలి. రేవంత్ రెడ్డి చెప్పాడని కేసిఆర్‌ను సీతక్క తిట్టడం న్యాయమేనా? తెలంగాణ రాష్ట్రాన్ని స్థిరత్వం కోల్పోయే విధంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న తీరు చూసి బాధతో కేసీఆర్ సభలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఎందుకు కుదేలైందో పొంగులేటి సమాధానం చెప్తారా ? 24 గంటల కరెంటు, సాగునీళ్లు,తాగునీళ్లు, రైతుబంధు,రైతు బీమా, ఆసరా,ఐటి, రియల్ ఎస్టేట్ అన్ని రంగాలను కేసీఆర్ అభివృద్ధి చేశారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే మంత్రులు ఎదురుదాడి చేశారు. జీఓ నంబర్ 46 ద్వారా లక్షమంది కానిస్టేబుల్స్‌ను వాడుకుని చెత్తబుట్టలో పడేసారు. ఎన్నికలముందు ఫోటో షూట్ చేశారు. ఈరోజు వాళ్లు సుప్రీంకోర్టు మెట్ల దగ్గర ఉన్నారు. అన్ని తప్పులు చేస్తున్న చిల్లర గవర్నమెంట్‌ని ప్రశ్నిస్తే తప్పు అన్నట్లుగా మాట్లాడుతున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్ల కళ్ళల్లో రక్తం తిరుగుతుంది. 20 నుంచి 30 శాతం ఆర్‌ఆర్ ట్యాక్స్ కట్టాల్సిందే. ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదు. సుతి లేని మంత్రివర్గం. తెలంగాణ సబ్బండ వర్గాలకు, మీడియా ప్రతినిధులకు, సోషల్ మీడియా ప్రతినిధులకు బిఆర్ఎస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు.' అని పేర్కొన్నారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. దభారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుద్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్ముకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

### భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

**భద్రాచలం- నీలగిరివార్త :**

ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్‌డిఒ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టు-కుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

### కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**నల్గొండ- నీలగిరివార్త :**

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకు న్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమిషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.

## బీఆర్ఎస్ సభ సక్సెస్!

- కేటీఆర్ ట్వీట్ వైరల్
- కేసీఆర్ మీద అచంచల విశ్వాసాన్ని చూపించిన ప్రజలకు ధన్యవాదాలు

**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :**



వరంగల్ రజతోత్సవ సభ సూపర్ సక్సెస్ కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. రజతోత్సవ సభకు లక్షలాది మంది ప్రజలు, కార్యకర్తలు రావడంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణపై, మాజీ సీఎం కేసీఆర్ మీద అచంచల విశ్వాసాన్ని చూపించిన ప్రజలకు ధనవాదాలు తెలిపారు. 'దేశ చరిత్రలో అతిపెద్ద రాజకీయ సమావేశాలలో ఒకటైన బీఆర్ఎస్ రజతోత్సవ సమావేశాన్ని జాగ్రత్తగా ప్లాన్ చేసి, దోష రహితంగా నిర్వహించారు. రాష్ట్ర పోలీసుల ట్రాఫిక్ నిర్వహణ లోపం కారణంగా లక్షలాది మంది వేదిక వద్దకు చేరుకోలేకపోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తల శక్తి ఈ సమావేశంలో పూర్తిగా ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమాన్ని నిజంగా చారిత్రాత్మకమైనదిగా, అద్భుతమైన విజయంగా మార్చినందుకు తెలంగాణ ప్రజలు,నిర్వాహకులు, బీఆర్ఎస్ నేతలకు,కేడర్‌కు, సోషల్ మీడియా యోధులకు హృదయపూర్వక ధన్యవాదాలు. అద్భుతమైన కవరేజ్ ఇచ్చిన మీడియా సోదరులకు ధన్యవాదాలు' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## సిఎస్‌గా రామకృష్ణారావు

మొదటి పేజీ తరువాయి

రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

## పద్మభూషణ్ అందుకున్న బాలకృష్ణ

మొదటి పేజీ తరువాయి

జాడల్లో ప్రయా ణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్రనటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు. జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## ఐటి గురించి మాట్లాడితే ఆశ్చర్య పోయారు

మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.. అమరావతి పునర్నిర్మాణానికి ప్రధాని మోడీని సీఎం స్వయంగా ఆహ్వానించారు.. సభకు ప్రధాని మోడీ, మధ్యాహ్నం 3:25కి వస్తారు.. 3:32కి వేదిక మీదకు వస్తారు.. 3:50కి 11 నిముషాల అమరావతి పనుల వీడియో ప్లే అవుతుంది.. 4:05 నుంచి 40 నిముషాలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారు.. ఆ తరువాత ప్రధాని నరేంద్ర మోడీ బయల్దేరి వెళ్తారు? అయితే? మోడీ రాక సమయంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయి.. అలాగే రైతులు చేరుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సీఎం ఆదేశించారు. ఇకపై ప్రధాని మోడీ పర్యటన పూర్తయ్యే వరకు ప్రతీ రోజూ సీఎం సమీక్షలు నిర్వహించనున్నారు..ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగు వారు ఉంటారన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు.

## పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఏప్రిల్ 22న పహల్గాం లోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం 29-4-2025




## తహసీల్దార్ ను కలిసిన ఏ పి ఎన్ జి ఓ అసోసియేషన్ కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్



**మార్కాపురం , ఏప్రిల్ 28,నీలగిరి వార్త ప్రతినిధి తిప్పనబోయిన మల్లికార్జున:**
మార్కాపురం తాసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కె చిరంజీవి ని వారి కార్యాలయంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చేగిరెడ్డి రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అంగిరేకుల శ్రీనివాసులు యాదవ్, ఆకుల శ్రీహర్ష, తదితరులు కలసి గ్రీవెన్స్ లో దరఖాస్తు ఇవ్వడం జరిగినది. ప్రస్తుత ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నకు కేటాయించబడిన స్థలము, అందులోని భవనము యావత్తు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆన్లైన్ చేయవలసిందిగా, వన్ బి అడంగల్ జారీ చేయవలసిందిగా కోరుచు దరఖాస్తును సమర్పించారు. ఇందుకు స్పందించిన తాసిల్దార్ రికార్డుల ప్రకారం చర్యలు వెంటనే తీసుకొనగలనని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు.

## శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం



**మార్కాపురం ఏప్రిల్28 నీలగిరి వార్తా ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున :**
స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులను ప్రారంభించడం జరిగినది. మార్కాపురం సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన శాస్త్రి అధ్యక్షతన ప్రారంభ సమావేశం నిర్వహింపబడింది. కార్యక్రమానికి విశ్రాంతి ఉపసంచాలకులు డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తొలుత జ్యోతి ప్రజ్వలనం తర్వాత విద్యార్థుల ప్రార్థనాగీతం ఆలపించారు. డాక్టర్ మధుసూదన శాస్త్రి పుస్తక పఠనం అందరికీ అవసరమైన విషయమని ముఖ్యంగా విద్యార్థులకు తప్పనిసరి అని తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులు అందుకు దోహదపడుతుందని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే ముఖ్య అతిథి డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి కథలు, కథనాలు చదవడం విద్యార్థులకు ఆసక్తితో పాటు విజ్ఞానాన్ని కలిగిస్తాయని అలాంటివి చదివేటప్పుడు కొత్త పదాలను నోట్ పుస్తకంలో రాసుకోవడం వల్ల వారి పదజాలం పెరుగుతుందని భాషా కౌశల్యం ఏర్పడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన శాస్త్రి, మహాభారత విజ్ఞాన సర్వస్వము నాలుగు భాగాలను మరికొన్ని విలువైన పుస్తకాలను వారి సతీమణి శ్రీమతి జయలక్ష్మి చేత గ్రంథాలయానికి బహుకరింప చేశారు. సుమారు పదివేల రూపాయల విలువ చేసే ఈ పుస్తకాలు గ్రంథాలయానికి ఒక విలువైన సంపద కాగలదు. గ్రంథాలయాధికారి జి.వి. శివారెడ్డి మాట్లాడుతూ 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు జరిగే ఈ వేసవి విజ్ఞాన తరగతులలో పుస్తక పఠనంతో పాటు ఆటపాటలు చిత్రలేఖనం సంగీతం చదరంగం వంటి కార్యక్రమంలో కూడా ఆయా రంగాలలో నిష్ణాతులను రావించి నిర్వహించబడుతుందని విద్యార్థులందరూ క్రమం తప్పకుండా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమంలోపాలుపంచుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగించడం అయినది.

## పాతబస్తీలో ఈడీ అధికారులు సోదాలు

**భూదాన్ భూముల వ్యవహారంలో రంగంలోకి దిగిన ఈడీ**

**పలువురు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులకు షాక్!**



**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త**
పాతబస్తీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో పలువురు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులకు షాక్ తగిలింది. భూదాన్ భూముల వ్యవహారంలో సీనియర్ అధికారుల పై సంచలన ఆరోపణలు వచ్చాయి. మహేశ్వరం మండలం నాగారంలో సర్వే నంలో భూదాన్ భూముల ను లే అవుట్ చేసి అమ్మిన వాళ్లపై ఈరోజు ఉదయం ఈడీ సోదాలు నిర్వహించింది.. మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫానా, సుఖుర్ ఇళ్లపై ఈడీ సోదాలు చేపట్టింది. భూదాన్ భూముల వ్యవహారంపై ఇటీవల హైకోర్టు సీరియస్ అయిన విషయం తెలిసిందే! ఆల్ ఇండియా సర్వీసెస్ తాజా మాజీ అధికారుల పాత్రపై హైకోర్టు మండిపడింది. ఉన్నతాధికారులకు పాత్రపై విచారణ జరిపించాలని హై కోర్టులో పిటిషన్ దాఖలైంది.. రెవెన్యూ అధికారుల సాయంతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములు బదలాయింపులు చేసినట్లు ఆరోపణలున్నాయి.. ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఈడీ, సీబీఐలకు హై కోర్టు నోటీసులు జారీ చేసింది. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. అధికారులకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపే అవకాశం ఉంది.

## మంత్రి పొంగులేటికి పూలముక్కతో స్వాగతం పలిపిన మేయర్



**హనుమకొండ నీలగిరి వార్త.**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం( ఆర్ ఓ ఆర్)–2025 పై సోమవారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద పూల మొక్కను అందజేసి స్వాగతం పలికిన నగర మేయర్ గుండు సుధారాణి.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి

**తాండూరు / ఏప్రిల్ 28 :**
దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహద పడుతుందని తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

సోమవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్రెడ్డిలు హాజరైయారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.
కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ తెలిపారు. గ్రామీణ, ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని ఆ దిశగా పని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా నెరవేస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్లకు కరెంట్ ఉచితంగా అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.





శాసనమండలి చీఫ్ విప్ పి. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు తీర్చడంలో ప్రజలకు భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.
భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అధికారులకు పూర్తి అధికారం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లాలోని అటవీ భూముల పరిష్కారానికి కొత్త చట్టం ఎంతో దోదపడుతుందని ఆయన అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న అసైన్మెంట్ కమిటీలను పునర్నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని ఆయన ఆశాభవాని వ్యక్తం చేశారు. భూభారతి అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీవో రతన్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో గ్రామ రికార్డులు నిర్వహణ

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా...**
చిలుకూరు భూ భారతి చట్టం–2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కోదాడ డివిజన్ లోని చిలుకూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం, చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలు రూపొదించటం, చట్టం అమలు పర్చటానికి క్షేత్ర స్థాయి అధికారులు ఏర్పాటు, భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూ భారతి పోర్టల్ సమస్య లను పరిష్కరించేందుకు అధికారుల అధికారాలు అనే నాలుగు మూల స్తంబాల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు నని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ)నియమించబోతున్నారని తెలిపారు.భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం లో భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు.



భూమి తమదని నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి 12 సం. లు సాగు చేస్తున్నా వారు ధరఖాస్తు చేసుకున్న సాధాబైనామా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు.గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికి కి,గ్రామ పంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకి అప్పీల్ చేసుకోవచ్చు ఈ అవకాశం ధరణిలో లేదని తెలిపారు.భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొదించారని తెలిపారు.ఆధార్ వల్లే ప్రతి ఒక్కరి భూమికి భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. ముందుగా ఆర్ డి ఓ సూర్యనారాయణ సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా రైతులకు, ప్రజలకి వివరించారు.ఆర్డీ.ఓ సూర్యనారాయణ, తహసిల్దార్ అర్ ధ్రువ కుమార్ ఎంపీడీవో కే గిరిబాబు, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్, పిఎసిఎస్ చైర్మన్లు అలసకాని జనార్ధన్, బి రవీందర్ రెడ్డి, కొండ సైదయ్య అధికారులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసీ ఆఫీసర్స్ పాత్ర కీలకం

**డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. బి. రవీంద్ర నాయక్.**

**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
డి.హెచ్‌కు రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్స్ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు. సోమవారం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ బి రవీంద్రనాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఫార్మసీ ఆఫీసర్ రావడానికి సహకరించినందులకు కృతజ్ఞతా పూర్వకముగా పూలభోకే, శాలువా, స్వీట్స్, మెమొంటోలతో ఘనంగా సన్మానం చేసి నాము.డి హెచ్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున భానసంచా కాల్సి సబురాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ వైద్య ఆరోగ్య శాఖ లో ఫార్మసీ ఆక్ట్ 1948,,సెక్షన్ 42 అమలు చేయాలని ఈ క్రింది ప్రధాన సమస్యలు పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేసారు.
ఫార్మసిస్ట్స్ ప్రధాన సమస్యలు:
1.భస్తీ ధవఖానాల్లో ఫార్మసిస్ట్ లను నియమించాలి.
2.పల్లె ధవా ఖానాల్లో ఫార్మసిస్ట్ లను నియమించాలి 3. ప్రతి జిల్లాలో డి వి ఎల్ యం లలో ఫార్మసిస్ట్ గ్రేడ్ 1 లను నియమించాలి 4. ప్రతి జిల్లా డి.యం.హెచ్.ఓ ఫార్మసీ స్టోర్స్ లో రెగ్యులర్ ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 మరియు గ్రేడ్ 1 పోస్ట్ లు మంజూరు చేయాలి.5. ప్రతి జిల్లా టీచింగ్ ఆసుపత్రు లలో ఫార్మసిస్ట్ గ్రేడ్ 1 రెండు పోస్టులు,మరియు ఫార్మసీ సూపరవైజర్స్ రెండు పోస్ట్ లు, మరియు ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 లు పన్నెండు పోస్ట్ లు మంజూరు చేయాలి.6. ప్రతి %ూఎజ% లో ముగ్గురు ఫార్మసిస్ట్స్ లను నియమించాలి
7.ఫార్మసీ సూపర్ వైజర్ పోస్ట్స్ అన్ని జిల్లాల్లో ని టీచింగ్ ఆసుపత్రులలో కాళీ గా ఉన్నాయి.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రభుత్వము ఇచ్చిన సర్కులర్ ప్రకారం 13సం. లు సర్వీస్ పూర్తి చేసిన ఫార్మసిస్ట్ లకు సీనియారిటీ ప్రకారం ఖాళీ గా



ఫార్మసీ సూపర్ వైజర్ పోస్ట్ లలో నియమించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్బంగా డైరెక్టర్ మాట్లాడుచూ ఫార్మసిస్ట్లకు ఫార్మసీ ఆఫీసర్గా పేరు మారుస్తూ ప్రభుత్వం జీ ఓ ఇవ్వడం సంతోషం గా ఉందని,ఫార్మసిస్ట్ ల సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కారం చేస్థా నని హామీ ఇచ్చినారు.డి యం ఇ డా.నరేందర్ కుమార్,
టీ వి వి పీ కమిషనర్ డా. అజయ కుమార్ గారాలను కలిసి కూడా పూల భోకెలు ఇచ్చి స్వీట్స్ పంచి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు,కోశాధికారి యాదయ్య, గౌరవ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, పరబ్ కుమార్,మహేష్, అడ్వైజర్ ముత్తార్ మోహినూద్దీన్, అహ్మదుల్లా ఖాన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయ్ ప్రసాద్,ఖలీల్ హుస్సేన్, శ్రీధర్ రెడ్డి, అలీ,జాయింట్ సెక్రటరీలు చంద్రయ్య, దుర్గం అఖిల్,శ్రీశైలం,హన్మకొండ జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా సెక్రటరీ



యం అవినాష్,రాజేందర్, అరుణ జ్యోతి, పద్మజ, పార్వతి,అజయ్ కుమార్, రాఘవేందర్, రాబర్ట్ బ్రూస్, శ్రీనివాస్, రాధిక అలేఖ్య, పద్మజ, వనిత, కళ్యాణ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని రాజకీయ సమాధి చేయండి

**.ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి ధర్మ సమాజ్ పార్టీతో కలిసి నడవండి**

**.ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని నమ్మించి మోసం చేశారు మూడెకరాల భూ పంపిణీ చేయడంలో విఫలమయ్యారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయకపోగా నిధులను ప్రక్క దారి పట్టించారు రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయక దళితులను నిరాశ పరిచారు పదేళ్లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం నిరుపేదలు ఎదురు చూసి మనోవేదనకు గురయ్యారు బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించలేకపోయారు బీసీ రిజర్వేషన్స్ 33 శాతం నుండి 23 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేశారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ అమలు చేసి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు తీరని అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు బహుజన ప్రజలకు ఇంత అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి కేంద్రంలో ఆ పార్టీ నిర్వహించుకున్న రజతోత్సవ సభకు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను లారీలలో బస్సులలో పశువుల సంతకు తరలించినట్టుగా తరలించి శక్తి ప్రదర్శన చేసుకోవడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు బహిరంగ సభలకు మా బహుజన ప్రజలు కావాలి కానీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి కీలక పదవుల్లో నాయకత్వానికి పాతికేళ్లలో కనీసం ఒక్కసారి కూడా బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులకు ఇవ్వకపోవడాన్ని బట్టి బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ ప్రజాస్వామ్యం లేదని అది కుటుంబ పార్టీ అని విమర్శించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో విద్యార్థులు బహుజన ప్రజల ఆత్మ బలిదానాల పునాదుల మీద టిఆర్ఎస్ పార్టీ ప్రాణం పోసుకుంది కానీ పదేళ్ల పాలనలో కనీసం అమరుల కుటుంబాలకు తగిన న్యాయం చేయలేకపోయింది. అన్ని రంగాలలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు అన్యాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పటి బిఆర్ఎస్ పార్టీని రాజకీయ సమాధి చేయాలని అన్నారు బహుజన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా గత కొన్ని సంవత్సరాలుగా మన ప్రజలను నిత్య చైతన్యం చేస్తున్న డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో బహుజన ప్రజల సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఒక లక్ష కిలోమీటర్ల రథయాత్ర ప్రారంభించి అణగారిన వర్గాల ప్రజలతో మమేకమై చైతన్య పరుస్తూ బహుజన ప్రజలచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతంతో కాన్సిరాం యుద్ధ విధానంతో నిర్మాణమై ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతున్న ధర్మ సమాజ్ పార్టీతోనే కలిసి నడవాలని తద్వారా బహుజన ప్రజల సకల సమస్యలకు విముక్తి లభిస్తుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# సంగారెడ్డిలో యాదవుల రాజకీయ అవగాహనా తరగతులు

**వై ఐ ఎఫ్ ఆధ్వర్యంలో తరగతులు**




నీలగిరి వార్త సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 28:

యాదవ్ విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన యాదవుల రాజకీయ అవగాహనా తరుగతుల కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో యాదవ విద్యావంతులు పాలుగొని యాదవులు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో అభివృద్ధి కొరకై చేపట్టావలసిన కార్యక్రమాల గుర్చి చర్చించటమైనది. ఈ కార్యక్రమంలో చలకాని వెంకట్ యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్యాంగం రిజర్వేషన్లు సమకాలీన రాజకీయాల గురించి ప్రసంగించారు. డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదవుల సంస్కృతి చరిత్ర గురించి ప్రసంగించారు. బేరి రామచందర్ యాదవ్ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు విద్యాభివృద్ధి గురించి యాదవుల డెవలప్మెంట్ గురించి మాట్లాడారు. డాక్టర్ బండారు పాండురంగరావు జిల్లా అధ్యక్షులు యాదవుల విద్య ఉద్యోగ రాజకీయ అభివృద్ధికై చేపట్టిన, చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రశాంగిచ్చారు చివరిగా వై ఎస్ ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి యాదవ్ మహిళా రిజర్వేషన్లు సబ్ కమిటీ గురించి ప్రసంగించారు.

# బసంత్ నగర్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఉన్న ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన మనాలి ఠాకూర్



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 28:

పాలకుర్తి మండలంలోని బసంనగర్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఉన్న ఐకెపి కేంద్రాన్ని ఈరోజు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఐకెపి కేంద్రంలోని కార్యకలాపాలలో నిమగ్నమైన రైతులతో పాటు, హమాలీ కూలీలతో ఆత్మీయంగా పాలకరించారు వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ పంటలు మార్కెట్‌కు చేరే ప్రక్రియలో ఎదురయ్యే సవాళ్ళను వివరించగా, కూలీలు తమ జీవన విధానానికి సంబంధించి ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, “రైతుల పక్షాన నిలబడటం మా బాధ్యత. వారి అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం రాజ్ ఠాకూర్ స్వయంగా ప్రభుత్వ అధికారులతో చర్చిస్తారు,” అని హామీ ఇచ్చారు. కూలీల హక్కులు, మౌలిక వసతుల విషయంలో సత్వర పరిష్కారాలకు కృషి చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఎస్ ఎమ్ ఆర్ గార్డెన్ లో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన లో భాగంగా కొత్తగా తీసుకు వచ్చినటువంటి 2025 భూభారతి చట్టం పై అవగాహన సదస్సు సోమవారం రోజున నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసినారు మొదటగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టినందుకు వారితో సమానంగా నిరుపేదలు సన్న బియ్యం తినడం సహించలేక కెసిఆర్ కి చాలా బాధేస్తుందని నిరుపేదలకు ఫ్రీగా 200 యూనిట్లు కరెంట్ ఇవ్వడం కెసిఆర్ కి బాదేస్తుంది కేవలం 500 కు సిలిండర్ గ్యాస్ ఇవ్వడం దొరకు బాదేస్తుంది అని బిఆర్ఎస్ వైకరిపై తీవ్రంగా మండిపడ్డాడు ఏది ఏమైనా ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని అట్లాగే పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలవారికి అర్హులైన వారికి కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది దీనిలో అనుమానమే లేదన్నారు ఈ భూభారతి చట్టంలో అనేక అంశాలను పొందుపరిచామని వాటి గురించి మండలానికి అతిథిగా విచ్చేసినటువంటి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ చెబుతారని అన్నారు అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా ఆడబిడ్డలకు బస్సు ప్రయాణానికి ఉచిత టికెట్ హామీ ఇచ్చి ఆచరణ లోకి తీసుకువచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ 2025 భూభారతి అవగాహన చట్టం గురించి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం వస్తే మా భూ సమస్యలన్నీ పరిష్కారానికి వస్తాయని పూర్తి నమ్మకంతో విశ్వాసంతో గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మీ యొక్క దీవెనలతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాం బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2020 లో తీసుకువచ్చినటువంటి ధరణి చట్టాన్ని వారి స్వార్థానికి అనుగుణంగా వారే నాలుగురు కలిసి ధరణి చట్టాన్ని తీసుకువచ్చారు కానీ మేము మా స్వార్థానికి కాకుండా ప్రజల మేలుకోసం దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలోని రెవెన్యూ చట్టాలని క్షుణ్ణంగా పరిశీలించి అందులో మనకు అవసరమైన వాటిని తీసుకొని ఒక అద్భుతంగా తెచ్చిన చట్టమే ఈ భూభారతి చట్టం 2020 ధరణి చట్టంలో ఆన్లైన్లో సాదబైన ఉన్న వాళ్ల కోసం 926,000 మంది అప్లై చేసుకున్నారు కానీ ఆ 2020 ధరణి చట్టంలో సాదా బైనామాల అంశమే పేర్కొనలేదు దాని వలన అధికారులు ఏ రకమైన నిర్ణయాలు తీసుకోలేదు అంతేకాకుండా కోర్టులు కూడా ఈ చట్టం లోనే అంశం లేదు మేమేం చేయలేమని తీర్పు ఇచ్చిన కారణంగా ఆ అప్లికేషన్స్ అన్ని పెండింగ్ లో ఉన్నాయి కానీ మన భూభారతి చట్టంలో ఆ తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల అప్లికేషన్ లో నిజమైన జన్యూన్ గా ఉన్నవాటిని పరిశీలించి పరిష్కరించేది ఈ చట్టంలో పొందు పరిచాము అంతేకాకుండా ఒక ఎమ్మార్వో ఉద్దేశపూర్వకంగా ఏదైనా తప్పు చేస్తే ఒకరి భూమి ఒకరికి ఎక్కిస్తే ఆర్డిఓ దగ్గరికి వెళ్లొచ్చు ఆర్డీవో కూడా న్యాయం చేయకపోతే అడిషనల్ కలెక్టర్ దగ్గరికి వెళ్లొచ్చు అడిషనల్ కలెక్టర్ తప్పు చేస్తే కలెక్టర్ దగ్గరికి వెళ్లొచ్చు కలెక్టర్ తప్పు చేస్తే సిసిఎల్ఎ దగ్గరికి వెళ్ళొచ్చు సీసీఎల్ఎ తప్పు చేస్తే స్పెషల్ ట్రిబినల్స్ పెడుతున్నాము ఈ స్పెషల్ ట్రిబినల్స్ లో సామాన్య ప్రజలకు కోర్టును ఆశ్రయించకుండా ప్రజల కష్టాలను తీర్చడానికి అవసరాన్ని బట్టి రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ట్రిబినల్స్ ని కూడా ఏర్పాటు చేసే అవకాశాన్ని ఈ చట్టంలో పెట్టడం జరిగింది రైతన్నలకు మ్యాప్ తో రిజిస్ట్రేషన్ చేసే అంశాన్ని కూడా ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది దీనివలన భూ పంచాయతీలు భూతగాదాలు వీలైనంతవరకు తగ్గుతాయి 6000 మంది సర్వేయర్లకు ట్రైనింగ్ ఇచ్చి వారికి లైసెన్స్ ఇచ్చి లైసెన్స్ సర్వేయర్లను మీ మండలానికి పంపడం జరుగుతుంది ఈ అంశాన్ని కూడా ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది ఇటువంటి అనేక అంశంల%ష్ట్రశీవ%సమస్యలను పరిష్కరించడానికి ఈ చట్టంలో పొందుపరిచాము అంతేకాకుండా ప్రభుత్వ స్థలాలు ఏమైతే ఉన్నాయో అవి రెవెన్యూ కావచ్చు ఫారెస్ట్ భూములు కావచ్చు వక్ఫ్ బోర్డు భూములే కవచ్చు దేవదాయ భూములే కావొచ్చు ఈ భూములను ఎవరైనా కబ్జా చేస్తే ఈ 2025 భూభారతి పోర్టల్ లో ఏ గ్రామంలో నుంచి అయినా మీ ఇంటి వద్ద నుండే డైరెక్ట్ గా కంప్లైంట్ చేసే అవకాశాన్ని ఈ పోర్టల్ లో పొందుపరిచాము అని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ 2025 భూభారతి చట్టం అందరికీ సమాన న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి నాగరాజు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర ముఖ్య నేతలు అధికారులు టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు సంతాజి హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గొర్రె మహేందర్ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు గోడిశాల యాదగిరి గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు అంబాల స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పాక రమేష్ డాక్టర్ బొల్లెపోగు రమేష్ శనగరపు వెంకటేష్ అర్జును గౌడ్ చల్లూరి వేణు శీలం అనిల్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎర్రోళ్ల వంశీ క్రాంతి కుమార్ నరేష్ చైతన్య మండ సుమన్ వినోద్ కుమార్ వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజంపేట ఏప్రిల్ 28 (నీలగిరి వార్త)



రాజంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కామారెడ్డి హోటల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు బాలయ్య, షేక్ అబ్దుల్, రాములు, అరుంధతి మేడం, గోపాల్, బొర్రా రాజు గౌడ్‌లను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందిస్తూ ఘనంగా సన్మానించారు. సమ్మేళనంలో సతీష్, రమేష్, ప్రతాప్, నరేష్, విజయ్, మల్లేష్, కిషోర్, లక్ష్మణ్, శ్యాం తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు తమ బోధనా దశలో విద్యార్థులతో గడిపిన సంతృప్తికర క్షణాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పూర్వ విద్యార్థులు తమ చదువుకాలంలో జరిగిన ఆసక్తికర సంఘటనలను, ఉపాధ్యాయుల చేత నేర్చుకున్న జీవన విలువలను గుర్తు చేసుకున్నారు. మా గురువులు మాకు కేవలం విద్యే కాదు, క్రమశిక్షణ, జీవన నైపుణ్యాలను కూడా నేర్పించారు. ఈ సమ్మేళనం మాకు మళ్లీ బాల్యాన్ని తలిపించింది, అని ఓ పూర్వ విద్యార్థి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విందు భోజనం నిర్వహించగా, పాత స్నేహ బంధాలు మరింత బలపడ్డాయి. పాఠశాల జ్ఞాపకాలను పునర్జీవింపజేసిన ఈ కార్యక్రమం అందరిని ఆనందానికి లోనయ్యేలా చేసింది.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్..!!

**నిషేధిత గంజాయి పై ఉక్కుపాదం**

**:గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 28:

ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపి మడత రమేష్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్ నగర వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్న వారిని పక్క సమాచారం మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని చింతూరు మండల కేంద్రం చెందిన సవలం మల్లేష్ జగిత్యాల జిల్లా గుడిసెలపేట చెందిన అలక సందీప్, మద్దెల హరీష్ లు ద్విచక్ర వాహనంపై రెండు కిలోల గంజాయిని ఓపెన్ ప్లాట్స్ వద్ద తరలించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పక్క సమాచారంతో ఎస్సై కొట్టే ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ముగ్గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు కిలోల గంజాయి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. అలాగే తమ తల్లిదండ్రులు పిల్లలను గంజాయికి మత్తుకు బానిస కాకుండా చూసుకునే బాధ్యత వారి కుటుంబ సభ్యులపై ఉందని ఏసీపి రమేష్ అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో నిషేధిత గంజాయి పై ఉక్కు పాదం మోపడం జరుగుతోందని ఎప్పటికప్పుడు బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో నిఘా పెట్టి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎసిపి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి అమ్మితే తమకు సమాచారం ఇస్తే తమ పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏఎస్సై బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎండ తీవ్రతపై ప్రజలకు జాగ్రత్తలు సూచించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రోజు రోజుకీ పెరుగుతున్న ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా జిల్లా ప్రజలకు సీజనల్ వ్యాధుల్లో భాగంగా గత పది రోజుల నుంచి వేడి గాలులతో పాటు ఎండ తీవ్రత బాగా ముదురు తున్నందున సిరిసిల్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయటకు వెళ్ళేటప్పుడు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రయాణాలు రైతులు వ్యవసాయ పనుల కు బయటకు పోకుండా తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లినచో ఎండ దెబ్బ తగలకుండా తల రుమాలు గొడుగు టోపీ లతోపాటు తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని త్రాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని సూచించనైనది. ఒకవేళ వడదెబ్బ తగిలిన వ్యక్తికి జ్వరము తల తిరగడం లక్షణాలతో పాటు చెమట రూపంలో అధికంగా బయటికి పోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లే ప్రమాదం ఉండడం వలన తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దావకానకు దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని ఆరోగ్య ఉప కేంద్రం కు గాని వెళ్లి లేదా దగ్గర్లోనే ఆశ దగ్గరికి వెళ్లి ఓ ఆర్ ఎస్ ద్రావణం సేవించడం వల్ల వడదెబ్బ నుండి రక్షించుకోవాలని అధిక వేడిగాలతో ప్రజలు అనారోగ్యం పడే అవకాశం ఉండడం వల్ల కొబ్బరి నీళ్లు కొంచెం కొంచెం గా తాగాలని నిమ్మరసం మజ్జిగ చెరుకు రసం వంటి పానీయాలు తీసుకోవాలని గంటకు ఒక ఒక గ్లాస్ చొప్పున మంచి నీరు తీసుకోవడం వల్ల ఎయిర్ కూలర్ ఏసీలు వాడడం వల్ల వేడి గాలుల నుంచి నుంచి వడదెబ్బ నుంచి రక్షించుకోవచ్చు అని తెలియజేసినారు. ఒకవేళ వడదెబ్బ తగిలిన తక్షణమే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి చికిత్స తీసుకోవాల్సిందిగా తెలియజేయునది. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు గర్భిణీలు బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులు విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత తెలియజేశారు.

# గాంధీ విగ్రహానికి పార్ట్ టైం అధ్యాపకుల వినతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైం అధ్యాపకులు ఏడవ రోజు సమ్మెలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ, గాంధీ దృష్టిలో విద్య అనేది సమానత్వం సాధించడానికి ఒక సాధనమని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గాంధీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకుల విద్య దేశాభివృద్ధికి తోడ్పడుతుందనీ, అలాంటి విశ్వవిద్యాలయాలలో నేడు పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. తమకు ఇప్పటివరకు కనీస వేతనం కూడా లేదని అన్నారు. జి.ఓ 21 ని సవరించి తమ సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇకనైనా పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపరమైన డిమాండ్లను గుర్తించి తమకు న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

# కొల్లూరు మూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నూతనంగా నిర్మించిన అన్నదాన భవన్ ను పరిశీలించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఆలయ ఈఓ కె.వినోద్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర సరస్వతి స్వామి వారిని దర్శించుకొనెందుకు శృంగేరి వెళ్లిన నేపధ్యంలో కొల్లూరు శ్రీ మూకాంబిక అమ్మవారి దర్శనము చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ట్రస్టు చైర్మన్ శాలువతో సత్కరించి ప్రసాదం అందజేసిన అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన అన్నదాన భవన్ ను పరిశీలించి వేములవాడ రాజన్న ఆలయం లో నూతనంగా నిర్మించబోవు నిత్యాన్నదాన సత్రం కూడా ఈ మాదిరిగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్కిటెక్ చీఫ్ ఇంజనీర్ స్థాపతి ఆలయ అధికారులకు సూచనలు చేసినారు.

# యాదవ్ విద్యావంతుల వేదిక అవగాహన సదస్సు ఆధ్వర్యంలో భేరి రాంచందర్ యాదవ్

### పలువురు యాదవ విద్యావంతులు



**శేరలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా డాక్టర్ బి పాండురంగారావు యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రాజకీయ అవగాహన తరగతులు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యాదవ్ విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, యాదవ్ విద్యావంతుల రాష్ట్ర గౌరవ సలహాదారులు భేరిరామచందర్ యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో అధికారం రావాలంటే బీపీ మండల్ 40 సిఫారసులకై పోరాటం చేయాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీపీ మండల్ విగ్రహాలు పెట్టాలి అని అన్నారు. యాదవులు బీసీలు ఏకమై బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. బీపి మండల్ కు భారత రత్న ఇవ్వాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బిపి మండల్ జయంతి వర్ధంతిలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా చేయాలి అని డిమాండ్ చేశారు. భేరి రామచంద్ర యాదవ్ యాదవులు బీసీలు ఏకమై విద్యా ఉద్యోగ ఆరోగ్య అభివృద్ధి రాజకీయ హక్కులకై పోరాటాలు చేయాలని అన్నారు.

**సంగారెడ్డి:**
యాదవ విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి. పాండురంగరావు యాదవ్ నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి తోకల రాజు యాదవ్ సమన్వయంతో, 28 ఏప్రిల్ 2025న జిల్లా స్థాయి రాజకీయ అవగాహన తరగతులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.సాయంత్రం 4 గంటలకు పూజా కార్యక్రమంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు, హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఆయన తన ప్రసంగంలో యువతలో రాజకీయ చైతన్యానికి, సమాజ అభివృద్ధికి విద్యావంతుల పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు.

తర్వాత నిర్వహించిన అవగాహన తరగతుల్లో ప్రఖ్యాత వక్తలు వివిధ అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు:

యాదవుల చరిత్ర – సంస్కృతి – విద్యావంతుల పాత్ర పై బేరి రామచేందర్ యాదవ్ విశ్లేషణాత్మకంగా మాట్లాడారు.

ధరణి పోర్టల్, భూభారతి మరియు భూ న్యాయ సంబంధిత సమస్యలు పై నాగరాజు యాదవ్ అడ్వకేట్ ప్రాసంగిక అవగాహన కల్పించారు.యాదవ సమాజంలో మూఢనమ్మకాలు నిర్మూలన, బాల్యవివాహాల నివారణ అంశంపై దుడిమెట్ల శ్రీనివాస్ యాదవ్ సమగ్ర విశ్లేషణ చేశారు.

రాజ్యాంగ ప్రాముఖ్యత మరియు సమకాలీన రాజకీయాల్లో యాదవుల పాత్ర గురించి చలకాని వెంకట్ యాదవ్ విలక్షణంగా వివరించారు.కుల సంఘాల అవసరం, సమాజ సంఘటనా శక్తి పై ఆవుల వెంకటేష్ యాదవ్ భావోద్వేగంతో మాట్లాడారు.మహిళా రిజర్వేషన్స్ – సబ్ కోట అంశం పై జయలక్ష్మి యాదవ్ మరియు బాలు యాదవ్ చక్కటి అవగాహన కల్పించారు.

ఈ అవగాహన తరగతుల ద్వారా యువతలో రాజకీయ అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజ సేవ దిశగా కొత్త దారులు తెరుచుకుంటాయని నిర్వాహకులు తెలిపారు.

పలువురు జిల్లా నాయకులు, విద్యావంతులు, యువత ఈ కార్యక్రమంలో అందెల కుమార్ యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు శివ కుమార్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్, యాదవ్ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పాల్గొని తమ ఆశయాలను పంచుకున్నారు.సభ చివర్లో యాదవ విద్యావంతుల వేదిక నాయకులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తృతంగా జిల్లాలో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు డా. బి.పాండురంగరావు యాదవ్ తెలియజేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్య అధికారులను సూచించిన కలెక్టర్ ప్రతీక్ జైన్





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌లతో కలసి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల వివరాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏవైనా మందుల లోటు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవసరమైన మందులను సరఫరా చేయిస్తానని కలెక్టర్ తెలిపారు.అనంతరం పెద్దేముల్ బి సి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ గారి ఆకస్మిక పర్యటనలో తహసిల్దార్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, డాక్టర్ శ్వేత,, ఎంపిడిఓ ల తో పాటు ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ దుర్గానగర్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా సూరేపల్లి శ్రీనివాస్



**హయత్ నగర్ నీలగిరి వార్త ( ఏప్రిల్ 28):**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గానగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా సూరేపల్లి శ్రీనివాస్ అదివారం ఎన్నికైనట్లు ఒక ప్రకటన లో తెలిపారు. కాలనీ నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా కొంపల్లి సైదులు గౌడ్, గండు లింగస్వామి గౌడ్, గౌరవ సలహాదారుగా భూపతి వీరస్వామి గౌడ్, ప్రదాన కార్యదర్శి గా తొగిటి నాగ బ్రహ్మం, జాయింట్ సెక్రటరీలుగా పగుడాల వెంకటేష్, వాడపల్లి అనిత, ట్రెజర్ గా పానుగోటి శశాంక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పటెల్ సంజీవ,దేవరకొండ రవి,పానుగోటి అశ్విని, నారి ధనమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తన్నీరు వాసు,నారి భీరయ్య, కొయ్యడ సుశీల, అల్లే కృష్ణయ్య, కరపాల రత్నం, సప్పిడి నాగేష్, బైరగోని విజయరాణి కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు సూరేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమాభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు.తనకు పదవీ భాధ్యతలు అప్పగించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఫుట్ పాటు పై అక్రమదుకాణాలు

### పట్టించుకోని అధికారులు



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలోని 100 ఫీట్ల రోడ్డులో వ్యాపారస్తులు రోడ్ల మీద ఫుట్పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు చేయడం వల్ల కాలనీ వాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారురోడ్డును ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ఇతర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వ్యాపారస్తులు రోడ్ల పక్కన అక్రమంగా ఫుట్ పాత్ కబ్జా చేయడం,ట్రాఫిక్ జాం క్రియేట్ చేయడం, ధూళి, ధూమంతో గాలి కాలుష్యం వంటి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు, వాహనదారులు అంటున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఫుట్ పాత్ లపై అక్రమ వ్యాపారాలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఏసిఆర్ ,భృంగి జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

### విద్యార్థులను అభినందించిన మాజీమంత్రి డా" ఏ .చంద్రశేఖర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
ఎంపీసీ.ఫస్ట్ ఇయర్ 468/470 దీపిక
బైపిసి. ఫస్ట్ ఇయర్
425/440 సాదియా
424/440 సుమయ జహన్
424/440 ఎండి ఇలియాస్
ఎంపీసీ. సెకండ్ ఇయర్
987/1000 ఇందు
బైపిసి. సెకండ్ ఇయర్
994/1000 కీర్తి







గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం కళాశాలను ప్రారంభించాం 11 సంవత్సరాల నుంచి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారు ఈ ప్రాంత విద్యార్థుల కు నాణ్యమయిన విద్యనందించడం మా లక్ష్యం ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లదండ్రులను . అధ్యాపక బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో శివప్రసాద్ కుమారస్వామి వినోద్ రమాదేవి మహేందర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్యకు సుపారి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రియుడిపై మోజుతో కట్టుకున్నోడినే కడతేర్చేందుకు యత్నించిన ఓ ఇల్లాలి ప్రయత్నం బెడిసికొట్టి చివరకు కటకటాలపాలైంది. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. సోమవారం ఎస్పీ రాజేశ్‌చంద్ర వివరాలు వెల్లడించారు.

మాచారెడ్డి మండలం ఘన్‌పూర్‌కు చెందిన సాడెం కుమార్ మెదక్ మున్సిపాలిటీలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. అలాగే అల్వాల్‌కు చెందిన కాంపల్లి మహేష్.. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగలపల్లిలోని లలితమ్మ ఆలయంలో పూజారిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో కుమార్ భార్య రేణుకకు పూజారి మహేశ్‌తో ఏర్పడిన పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది.

దీంతో కుమార్‌ను అడ్డు తొలగించుకుంటే, అతని ఉద్యోగంతో పాటు ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చని రేణుక ప్లాన్ వేసింది. అనుకున్నదే తడవుగా ప్రియుడితో కలిసి భర్త హత్య కోసం అల్వాల్‌కు చెందిన మహ్మద్ అశ్ఫాక్‌తో రూ.15 లక్షలకు సుపారీ కుదుర్చుకుంది. రూ.2 లక్షలు అడ్వాన్సు కూడా చెల్లించింది. ఈనెల 21న ఉదయం భర్త ఇంటి నుంచి బయలుదేరగానే రేణుక ప్రియుడు మహేష్‌కు సమాచారమిచ్చింది.దీంతో అతను సుపారీ గ్యాంగ్‌కు తెలపడంతో అశ్ఫాక్ తన అనుచరులతో కలిసి ఫరీద్‌పేట శివారులోని సోలార్ ప్లాంట్ వద్ద కుమార్‌ను వెంబడించి రాడ్లు, గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేశారు. అదే సమయంలో ఓ కారు రావడాన్ని గమనించి దుండగులు పారిపోగా, కారులోని వ్యక్తులు పోలీసులకు సమాచారమిచ్చారు.

దీంతో వారు చేరుకుని కుమార్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ మేరకు హత్యాయత్నం కేసులో మహేష్, రేణుకతో పాటు సుపారీ గ్యాంగ్ మహ్మద్ అశ్ఫాక్, మహ్మద్ ముబీన్, మహ్మద్ యాకుబ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి కారు, ఆటో, గొడ్డలి, రెండు బైక్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. కేసును చేధించడంలో చాకచక్యంగా పనిచేసిన రూరల్ సీఐ రామన్,ఎస్సై అనిల్, క్రైం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# జన్మదినోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న టౌన్ సిఐ




**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వరి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ సిఐ కి స్వామివారి కండువా అందజేయగా అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందించారు. వీరితోపాటు ఆలయ పరిశీలకులు ఎన్ రాజేందర్ జి.గిరిబాబు మరియు ప్రోటోకాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రమాదాలు జరిగే ప్రదేశాల గురించి అధ్యయనం నిర్వహించిన సిఐ వీంద్రనాయక్ ఎస్సై బొజ్జ మహేష్



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**

ఎల్లారెడ్డి మండలం పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను సోమవారం అధికారులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, మున్సిపల్, ఆర్టీసీ, పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు ప్రమాదాలు జరిగిన స్థలాలను పరిశీలించి ప్రమాదం జరగడానికి గల కారణాలను విశ్లేషించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నివారణ చర్యల నివేదికను తయారు చేశారు. నివేదికను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు పంపుతామని సిఐ రవీంద్ర నాయక్, ఎస్ఐ మహేష్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలి





### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం నిజాంసాగర్ మండలం లోని గోర్గల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, వంటి ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. రైతుల మాట్లాడుతూ, లారీల కొరత ఉందని తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. ప్రజావాణిలో (95)అర్జీలు రావడం జరిగాయని తెలిపారు.ఈ ప్రజావాణిలో ఆర్డీఓ వీణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్‌కు శ్రీశైలం భ్రమరాంబ కళ్యాణ లడ్డు ప్రసాదం అందజేత



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి
యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం హైదరాబాద్ లో బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాశ్ కు శ్రీశైలం భ్రమరాంబ కళ్యాణ లడ్డు ప్రసాదం అందజేశామని అని ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి తెలిపారు.

# వేములవాడ పట్టణ వాసులకు రాజీవ్ యువ వికాస్ ఇంటర్వ్యూ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ఏప్రిల్ 30 నుండి 6వ తేదీ వరకు సర్టిఫికెట్ పరిశీలన ఇంటర్వ్యూ నిర్వహణ

వేములవాడ పట్టణంలోని 28 వార్డులలో రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వేములవాడ పట్టణ వాసులకు ఏప్రిల్ 30వ తేదీ నుండి మే 6వ తేదీ వరకు సర్టిఫికెట్ పరిశీలన ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు వేములవాడ మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తు దారులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీని తమ వెంట తీసుకు రావాల్సిందిగా ప్రకటనలో పేర్కొన్నారు ఇంటర్వ్యూలు వార్డుల వారీగా నిర్వహించ నున్నట్లు ప్రకటించారు. 30 ఏప్రిల్ 01 నుండి 05 వార్డుల వరకు

02 మే 6 నుండి 10 వరకు వార్డులు

3 మే 11 నుండి 15 వార్డుల వరకు

5 మే నుంచి 16 నుండి 20 వార్డుల వరకు

6 మే నెల నుంచి 21 నుండి 28 వరకు వార్డులకు ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన వేములవాడ నియోజకవర్గ పార్టీ శ్రేణులకు నా యొక్క కృతజ్ఞతలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

తెలంగాణ రాష్ట్రంలోనే కనీవినీ ఎరగని రీతిలో వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజలకు ప్రజా ప్రతినిధులకు తెలంగాణ ఉద్యమకారులకు పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ సభతో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న విశ్వాసం, అభిమానం వచ్చిన జన సందోహాన్ని చూస్తుంటేనే తెలుస్తుంది. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల అభివృద్ధి పాలన చేపట్టిన సంక్షేమ పథకాలు కార్యక్రమాలు ప్రజల్లో ఎప్పటికీ చిరస్థాయిలో నిలిచిపోయాయి అనేదానికి వచ్చిన జన సందోహం కూడా నిదర్శనం రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ముందుకు వెళ్లేందుకు మీ ఆదరాభిమానాలు ఇలానే ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన వారి ఆత్మ శాంతికి ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు,అభిమానులు



నీలగిరి వార్త, హుజూర్ నగర్

ఏ.ఐ.సి.సి పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు,రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతి చేకూరేలా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ నుండి ప్రధాన రహదారి మీదుగా శాంతి స్థూపం వరకు జాతీయ జెండాలతో శాంతియుతంగా వెలిగించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దుచ్చర్యలకు, పాకిస్తాన్ కవింపు చర్యలకు నిరసనగా అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్రవాద నిర్మూలనకి పోరాడుదాం, భారతీయుల ఐక్యత చాటి చెప్పేలా శాంతి స్థాపనకు నడుం బిగిద్దాం అన్న ప్రతిజ్ఞ తో శాంతి ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువులు రోడ్లపైకి వచ్చి ప్రమాదాలు కలిగించడంపై చర్యలు

## రైతులకు అవగాహన కల్పించడానికి పశువులయొక్క సమాచారం సేకరించాలి

## "ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ"

మునగాల: ప్రతినిధి పాతకోట్ల నాగరాజు
నీలగిరివార్త: ఏప్రిల్ 28



మునగాల:ఎమ్మార్పీఎస్ మరియు ఎం.ఎస్.పి. మునగాల మండలంలోని అన్ని గ్రామశాఖఅధ్యక్షులు మరియు నాయకులకు తెలియజేయునది గ్రామాలలో ఉన్న రైతుల యొక్క పశువులు రోడ్లపైకి వచ్చి ప్రమాదాలు కలిగించడంపై చర్యలు తీసుకునేందుకు సమాచారం సేకరణ గురించి.. హైదరాబాద్ నుండి విజయవాడ దాకా సాగుతున్న జాతీయ రహదారి 65 మీద ఇటీవల పశువులు విపరీతంగా రోడ్లపైకి వచ్చి వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగించడం, మరియు పశువుల మరణాలు జరుగడం అనేది చాలా తీవ్ర సమస్యగా మారింది. ఈనేపథ్యంలో,మునగాల మండలంలోని ప్రతిగ్రామశాఖ అధ్యక్షులు తమ తమ గ్రామాల్లో పశువులు పెంచుతున్న ప్రతి వ్యక్తి వివరాలను సేకరించి ఇవ్వగలరని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ కోరారు,వారి పూర్తి పేరు వారి ఇంటి పేరుఫోన్ నంబర్ సేకరించిన ఈ సమాచారాన్ని ఎమ్మార్పీఎస్ మునగాల మండల కమిటీకి అందించవలసినదిగా కోరారు,ఈసమాచారం గౌరవ మునగాల ఎస్సై బి ప్రవీణ్ ప్రవీణ్ కుమార్, కి అందించబడతుంది, తద్వారా పోలీస్ శాఖనుండి సంబంధిత వారికి అవగాహన కల్పించబడుతుంది.పోలీస్ శాఖ ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా పరిగణిస్తూ, రోడ్లపైకి వచ్చే పశువులను గోశాలలోకి తరలించనున్నదని %ూ×% ప్రవీణ్ కుమార్ గారు తెలియజేశారు.అంతిమంగా, ఎమ్మార్పీఎస్ పక్షాన పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించటానికి మనందరమూ కట్టుబడిఉండాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ ఓ ప్రకటనలో పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో అంకిత భావంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయగలరని కోరారు.

# రైతులకు శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





నీలగిరి వార్త, హుజూర్ నగర్

ధరణి లో భూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రోజులు ఎదురు చూడాల్సి వచ్చిందని,రైతుల సందేహాలను నివృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అమలు పరిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని,వాటి నియమాలను కూడా తెలిపిందని,ఈ విధానం ద్వారా సులువుగా భూ సమస్యల పరిష్కార మార్గం చూపేలా భూ భారతి చట్టం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి భూ భారతి చట్టాన్ని అమలు చేస్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.భూములకు సంబంధించిన ప్రతి సమస్యను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులుతో కూడిన మ్యాప్ పొందుపరిచనున్నట్లు తెలిపారు.అలాగే భవతి చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.గతంలో జరిగిన కమిటేషన్ల పై అప్పిల్ చేసుకునేందుకు ధరణిలో అవకాశం లేదని కానీ భూ భారతిలో ముటేషన్లపై అభ్యంతరాలు ఉంటే రెండు అంచెలుగా అప్పిల్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారం చేసి మిగిలిన వాటిని భూ భారత్ ద్వారా పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

భూ భారత్ చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి పూర్తిగా అవగాహన కల్పించామన్నారు.ముందుగా ఆర్డిఓ శ్రీనివాసులు భూ భారతిలోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు.

అనంతరం తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభించారు.సమావేశం పూర్తి అయిన తరువాత రైతులు తమ సమస్యలను తెలిపి నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్,డి సి సి బి డైరెక్టర్ డి. వెంకటేశ్వర్లు,డి ఎ ఒ రాజేందర్ రెడ్డి,ఏ డి ఏ రవి,ఇన్చార్జి తాసిల్దార్ నాగేందర్, ఎంపీడీవో లావణ్య,పిఏసిఎస్ చైర్మన్లు శౌర రెడ్డి,జి నాగేందర్,గోపాలరావు ప్రజాప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి: ఎస్ఐ



నీలగిరివార్త /ఏప్రిల్ 28/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్నేహపూర్వక క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు.క్రీడలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని యువతకు సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి స్నేహాన్ని అలవర్చుకోవాలన్నారు. అంతకుముందు గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు మర్రి యేసురత్నం చిత్రపటానికి పూలమాలవేసి కొద్దిసేపు మౌనం పాటించారు.అనంతరం ఎస్ఐని క్రీడాకారులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, మరి ఏలియాస్,మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తరి సైదులు, గ్రామ పెద్దలు కందుల పెద్ద నాగిరెడ్డి, బీరవెల్లి సతీష్ రెడ్డి, మర్రి రాజా రత్నం,జిన్నా వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి,శీలం సైదులు,మర్రి ఆనందం, చంద్రయ్య,వెంకట్ రెడ్డి, అశోక్, కత్తుల సైదులు,శివారెడ్డి, పీఈటీలు దేవేందర్ రెడ్డి, జనార్ధన్, ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




## ఉగ్రవాదుల చర్యను ఖండిస్తూ ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

## కొండమల్లేపల్లిలో మృతులకు మౌనం పాటించి నివాళులర్పించిన ఎన్ హెచ్ ఆర్ సి

దేవరకొండ నీలగిరి వార్త

జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు అన్నారు. ఉగ్రమూకలు పహల్గంలోని పర్యాటక స్థలంలో సుమారు 28 మంది భారతీయ పౌరులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ఉగ్రవాదం నశించాలి అంటూ సోమవారం రాత్రి కొండమల్లేపల్లి సెంటర్లో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ ను అల్లకల్లోలం చేయడానికి ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుద ముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని తెలిపారు. ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యకు పాల్పడటం అమానవీయ చర్యని అభివర్ణించారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడటాన్ని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, జిల్లా కార్యదర్శి బండి నరేష్, జున్ను దయ, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పెద్దిశెట్టి సత్యం, ఆరిఫ్ ,అల్తాఫ్, శ్రీను ,యాదగిరి, రామకృష్ణ, జనార్ధన్ ,మైనుద్దీన్, బాబు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# కాశ్మీర్ పెహల్గాం దాడిని ఖండించిన మాజీ నీలకంఠేశ్వరాలే చైర్మన్ కోవూరి జగన్



కాశ్మీర్ లోని పెహల్గాం దాడిని ఖండించిన ప్రముఖ అయ్యప్ప సేవా సమితి నాయకులు, మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్, నిజాంబాద్ బాపూజీ వచ్చిన ఆలయం డైరెక్టర్ కొవ్వూరి జగన్ గుప్తా నిందితులని కఠినంగా శిక్షించాలని తెలియజేయడం జరిగింది.

# టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

## వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ కుమార్



నీలగిరి వార్త,హుజూర్ నగర్

టీబీ వ్యాధి గ్రస్తుల్లో పోషక ఆహార లోపాన్ని నివారించేందుకు న్యూట్రిషన్ కిట్టు సహాయకారిగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ కుమార్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రభుత్వం ద్వారా అందించిన న్యూట్రిషన్ కిట్లను 34 మంది వ్యాధి గ్రస్తులకు అందించిన అనంతరం డాక్టర్ యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ పోషకాహార లోపం,పేదరికం,సరిపోని జీవన పరిస్థితుల వలన టీబీ వ్యాప్తి పెరిగి ప్రమాదకర స్థితిలో మరణాలు సభవిస్తాయని అన్నారు.టీబీ వ్యాధి గ్రస్తులు పోషకాహారం,క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం వల్ల సులభంగా వ్యాధిని తగ్గించవచ్చు అన్నారు.టీబీ క్యాంప్ నిర్వహణ ద్వారా మండల వ్యాప్తంగా త్వరగా టీబీ రోగులను గుర్తించే అవకాశం ఉన్నదని,ప్రజలు గ్రామాల్లో నిర్వహించే క్యాంపులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మ,పి హెచ్ ఎన్ ఓ నూర్జహాన్ బేగం,సూపర్వైజర్ పద్మ,ఇందిరాల రామకృష్ణ,ఉదయగిరి శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ రమేష్,ఏ ఎన్ ఎం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్లూరు గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు



నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా...

సోమవారం నాడు కోదాడ బీ.ఎమ్.సీ పరిధిలో అడ్లూరు గ్రామంలో సంఘం డెయిరీ వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. డాక్టర్ యం. యశ్వంత్ రామ్ మరియు ప్రదీప్ ఉమామహేశ్వరరావు మరియు తెలంగాణ జోన్ హెడ్ కే నాగప్రభు మరియు కోదాడ ప్లాంటు బి.ఎం.సి మేనేజర్ వరప్రసాద్ రావు సూపర్వైజార్స్ రమేష్, రామక్రిష్ణ మిల్క్ కలెక్షన్ ఏజెంట్ కృష్ణారెడ్డి గ్రామ రైతులు ఆకుల శ్రీను , శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసి చాలా విజయ వంతంగా నిర్వహించడం జరిగింది రైతులు యొక్క సందేహాలను డాక్టర్ వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరాన్ని రైతులను సద్వినియోగం చేసుకుని చాలా సంతోషించారు...

# కోదాడ సర్వేనెంబర్ 149 లోని ఎన్.ఎస్పి భూమి గురించి దీక్ష



నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా...

కోదాడ సర్వే నెంబర్ 149 లోని ఎన్.ఎస్పీ.భూమి గవర్నమెంట్ హాస్పిటల్ భూమి, ఎన్ . హెచ్ 9 భూమి, లే అవుట్ లోని ఇంటర్నల్ రోడ్స్ భూమి మొత్తం ఆరు ఎకరముల భూమిని వారసులకు పౌతికమ్మి ద్వారా సర్వేనెంబర్ 149/1, 149/2 గా నాగుబండి వీరయ్య, నాగుబండి వెంకట నరసయ్యుల పేరుతో పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వగా ప్రభుత్వ భూములను కొదవ పెట్టుట, అమ్ముకొనుట చేసిన ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు కైకొనుటలేదని పొడుగు హుస్సేన్ ఈరోజు సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట మండుటెండలో నిరసన తెలిపినాడు. అడిషనల్ కలెక్టర్ రాంబాబు గారు లోపలకు పిలిపించి రిప్రజెంటేషన్ ఇవ్వు చర్యలు గైకొంటాను అనగా రిప్రజెంటేషన్ ఇచ్చి రసీదు తీసుకొనుట జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కుదరవల్లి బసవయ్య, కనగాల నారాయణ, చిల్లంచర్ల రవీంద్రనాథ్ ఠాగూర్, కనగాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు......

## సీపీని కలిసిన వరల్డ్ పీస్ బాధ్యులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ బాధ్యులు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కమీషనరేట్ లోని వారి కార్యాలయంలో కలిసి సంస్థ చేపడుతున్న శాంతి కార్యక్రమాలను సీపీకి వివరించిగా మంచి కార్యక్రమాలు చేపడుతున్న సంస్థకు సహకారం అందిస్తామన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహిస్తున్న మన పండుగలు కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్,వ్యవస్థాపకులు మొహమ్మద్ సిరాజుద్దీన్, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,పీఆర్వో నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈనెల 29వ తేది మంగళవారం (నేటి) నుంచి మే 10వ తేదీ శనివారం వరకు 12 రోజుల పాటు శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సహాయ కమిషనర్, ఆలయ ఈఓ కె.శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు వెల్లడించారు. ఈమేరకు సోమవారం మధ్యాహ్నం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలయ అధికారులు, సిబ్బందితో కలిసి వారు బ్రహ్మోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఈఓ శేషుభారతి మాట్లాడుతూ కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో ప్రతినిత్యం ఉదయం సాయంత్రం వాహన సేవలు, పూజలు జరుగుతాయని, ప్రతీరోజూ ఒక కుల సంఘం వారికి దాతలుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 29న మంగళవారం బ్రహ్మోత్సవాల అంకురార్పణ, ఉదయం గణపతి సేవ, సాయంత్రం సుబ్రహ్మణ్యేశ్వర సేవ జరుగుతుందన్నారు. ఉభయ దాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం వారు వ్యవహరిస్తారు. 30న బుధవారం అక్షయ తృతీయ, ధ్వజారోహణం, ఉదయం వృషభ వాహనసేవ, సాయంత్రం మృగ వాహనసేవ జరుగుతాయన్నారు ఉభయ దాతలుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ వారు వ్యవహరిస్తారు. మే 1న గురువారం ఉదయం మకర వాహనసేవ, సాయంత్రం చంద్రప్రభ సేవ జరుగుతాయన్నారు ఉభయ దాతలుగా వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు వ్యవహరిస్తారు. మే 2న శుక్రవారం శంకర జయంతి, శ్రీ భద్రకాళీ భద్రీశ్వరుల కల్యాణోత్సవం, ఉదయం సింహ వాహనసేవ, సాయంత్రం గజ వాహనసేవ జరుగుతాయన్నారు ఉభయ దాతలుగా వరంగల్ కమ్మ సేవా సంఘం వారు వ్యవహరిస్తారు. 3న శనివారం ఉదయం సూర్యప్రభ వాహనసేవ, సాయంత్రం హంస వాహనసేవ జరుగుతాయన్నారు ఉభయ దాతలుగా వరంగల్ జిల్లా సగర (ఉప్పర) సంక్షేమ సంఘం వారు వ్యవహరిస్తారు. 4న ఆదివారం విద్యారణ్య జయంతి ఉదయం పల్లకీసేవ, సాయంత్రం శేషవాహన సేవ జరుగుతాయన్నారు. ఉభయ దాతలుగా వరంగల్ ఉమ్మడి జిల్లా, తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం, విశ్వకర్మ మాతృ సంఘం వారు వ్యవహరిస్తారు. 5న సోమవారం గంధోత్సవము, సాయంత్రం సాలభంజిక సేవ జరుగుతాయన్నారు. ఉభయ దాతలుగా పద్మశాలి సంఘం వరంగల్, హనుమకొండ జిల్లాలు, గ్రేటర్ వరంగల్ వారు వ్యవహరిస్తారు. 6న మంగళవారం హరిద్రోత్సవం, లక్ష కుంకుమార్చన, సాయంత్రం రథోత్సవం జరుగుతుందన్నారు. ఉభయ దాతలుగా హనుమకొండ జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం వారు వ్యవహరిస్తారు. 7న బుధవారం ఉదయం భద్రపీఠ సేవ, సాయంత్రం అశ్వ వాహన సేవ జరుగుతుందన్నారు. ఉభయ దాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల (పురగిరి క్షత్రియ) సంఘం వారు వ్యవహరిస్తారు.



8న గురువారం వసంతోత్సవం ఉదయం చతురస్త సేవ, సాయంత్రం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) జరుగుతుందన్నారు. ఉభయ దాతలుగా తెలంగాణ రాష్ట్ర కుమ్మరి కుల సంఘం వారు వ్యవహరిస్తారు. 9న శుక్రవారం ఉదయం శరభ వాహన సేవ, సాయంత్రం పుష్పరథ సేవ జరుగుతుందన్నారు. ఉభయ దాతలుగా తెలంగాణ గౌడ సంఘం వారు వ్యవహరిస్తారు.

10వ తేదీ శనివారం శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణం బ్రహ్మోత్సవ పూర్ణాహుతి, చక్ర స్నానం ధ్వజారో హణం, బలిప్రదానం, శ్రీ భద్రకాళీ అమ్మవారికి కుంభాభిషేకం, సాయంత్రం 7.30గంటలకు పుష్పయాగం అనంతరం బ్రహ్మోత్సవ పరిసమాప్తి జరుగుతుందని ఈఓ శేషు భారతి వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ సూపరింటెండెంట్ అద్దంకి విజయ్ కుమార్, ముఖ్య అర్చకులు నాగరాజు శర్మ, కూచన హరినాథ్, కృష్ణ, శ్యామ్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టమైన నాయకత్వం ఉంటేనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయి

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి




హనుమకొండ నీలగిరి వార్త.

సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని డిసిసి భవన్ నందు హనుమకొండ %ుం% వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్థాగత,నిర్మాణ సన్నాహక సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ నాయకులు, కార్యకర్తలు 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకుల నుంచి అబ్జర్వర్లు జిల్లా పార్టీ అధ్యక్షులు పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ పార్టీకైనా పునాది గ్రామస్థాయి నాయకులు అని సంస్థాగత నిర్మాణంలో సామాజిక న్యాయం పాటిస్తామన్నారు. కులగనన జనాభా ప్రతిపాదికన అన్ని వర్గాలకు స్థానిక సంస్థాగత ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. త్వరలోనే మండల స్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని,అందరి నాయకత్వంతోనే మంచి ఏక అభిప్రాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. టిపిసిసి నుండి గ్రామస్థాయి వరకు పటిష్టమైన పార్టీ నిర్మాణం చేయడంలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ , రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో సూచనలతో పటిష్టమైన పార్టీ నిర్మాణం ఏర్పాటు చేస్తామన్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ రోజు నుండి నుంచి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహణ, మే 4 నుంచి 19 వరకు బ్లాక్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాల నిర్వహణ,మే 13 నుంచి 20 వరకు మండల స్థాయి సమావేశాలు ఉంటాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలని. ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని, అలాగే పలు విషయాలపై చర్చించారు.

## ఇది రజతోత్సవ సభ కాదు..

### తెలంగాణ అమరవీరులను, సిద్ధాంత కర్తలను మరిచిన అయ్యా కొడుకుల సభ.

### గంట రవి కుమార్ వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేసీఆర్ అసలు రంగు బయటపడింది.. నక్సలైట్లు అమాయకపు ప్రజలను చంపినప్పుడు మాట్లాడని కేసీఆర్ ఇప్పుడు వాళ్ళకు వత్తాసుగా మాట్లాడటం చూస్తుంటే విడ్డురంగా ఉంది.

నక్సలైట్ల మనస్తత్వం కెసిఆర్ ది అందుకే అమాయకపు తెలంగాణ ప్రజలను 10 ఏళ్ళు, పిడించి, హింసించారు. 11 ఏళ్లల్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులపై లెక్కలు చెప్పడానికి మీము సిద్ధం. ఎప్పుడు...? ఎక్కడికి...? రావాలో టైమ్, ప్లేస్ నువ్వే డిసైడ్ చేసి చెప్పు మీము ఆధారాలతో సహా వస్తాం.. కేసీఆర్..

అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పిచ్చి కూతలు కుస్తేనే ప్రజలు ఫామౌస్ లో కూర్చోబెట్టారు. అయిన అలాంటి అబద్దాలు ఇంకా చెప్పి తన పార్టీ కార్యకర్తలను కూడా మోసం చేస్తున్నాడు. నిన్నటి సభలో కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ సార్ కు కనీసం నివాళులు కూడా అర్పించకుండా అవమానించిండు కేసీఆర్. కనీసం వాళ్ళ ఫొటోలు కూడా పెట్టలేదు. ఎలుకతుర్తిలో సభ పెట్టి వరంగల్ లో సభ అని చెప్పుకోవడం సిగ్గు చేటు..కేసీఆర్ సభలో కాళీ కుర్చీలు తప్ప ఏమి లేదు.. అక్కడంత డోళ్ల.. కేసీఆర్ హెలికాప్టర్ లో వచ్చేటప్పుడు చుసి కాళీ కుర్చీలు ఉన్నాయి నిండాకనే వస్తాను అని గంట కింద కూర్చున్నాడు. ఇక నిండేలా లేదు అని అందరు బతిమిలాడి వేదికమీదకు తసునుకోని వచ్చారు. ప్రజలు రాలేదు అంటే ఇజ్జతి పోతుంది అని పోలీసులు అడ్డుకున్నారని, వాళ్లపై నింద వేసాడు. కెసిఆర్ భాషలో చెప్పాలి అంటే బబ్రాజమానం భజగోవిందం అన్నట్లు సాగింది సభ. పసలేని కెసిఆర్ ఉపన్యాసం. తెలంగాణ అనడైనా ఈనాడైన విలన్ నెంబర్ 01 కాంగ్రెస్ – కెసిఆర్ అంటున్నారు. విలన్ 02.కేసీఆర్ అని తెలంగాణ ప్రజలు అంటున్నారు..

మహిళలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి..మహాలక్ష్మి స్వరూపలైనా ఆడపిల్లలను ఆడపోరీలు అని అవమాన పరిచాడు. తెలంగాణ ఆడపడుచులను అవమానించిన కేసీఆర్. ఆడపోరిలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి.. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం. చట్ట పరంగా చర్యలకు వెనకడం.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ చిన్నమ్మ సుష్మస్వరాజ్ పాత్ర మరువలేనిది. చిరస్మరణీయం.. నీ మోసపూరిత ఉపన్యాసాలతో 1600 మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అశాస్త్రీయంగా తెలంగాణ రాష్ట్ర విభజన చేసింది అని మోడీ చెప్పాడు అది వాస్తవం. బిజెపి 2001లో మూడు రాష్ట్రాలను కొత్తగా ఏర్పాటు చేసినప్పుడు ఒక రక్తపు చుక్క కూడా చెందలేదు. శాస్త్రీయ పద్దతిలో ఏర్పాటు చేసాం .ఎలాంటి కొరివిలు పెట్టలేదు.. జనాభా ప్రతిపాదికన ప్రాంతాల యొక్క సహజ వనరుల ప్రాతిపాదికన బడ్జెట్



కేటాయించి మరి రాష్ట్రాలను ఏర్పాటు చేసిన ఘనత బిజెవిది. వాజ్‌పేయి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు కేసీఆర్. ఇంకోసారి మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త. %దీ=ా% అయ్యా కొడుకుల పార్టీ అయ్యింది. నిన్న వేదికపైన, వేదిక ముందు, వేదిక బయట మొత్తం అయ్యా కొడుకులే అల్లుడు హరీష్, కూతురు కవితను.. అయ్యకొడుకులు కలిసి ఖతం పట్టించే పనిలో ఉన్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రజల పక్షాన మాట్లాడతా.. కొట్లాడుతానడం విడ్డూరంగా ఉంది. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేసింది అసెంబ్లీలో.. పార్టీ సభలలో కాదు. పార్టీ పెట్టిన నాడు నీ పక్కకు ఉన్నోళ్లు.. నిన్నటి సభలో నువ్వు నీ కొడుకు తప్ప.. ఆ రోజు ఉన్నవాళ్లు నీ పక్కకు ఒక్కరు కూడా లేరు.

## ఎల్లాపూర్ నర్సరీని తనిఖీ చేసిన మేయర్

### నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్న మేయర్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జీ డబ్ల్యూ ఎం సి ఎల్లాపూర్ లో నిర్వహిస్తున్న నర్సరీ నీ నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికం గా తనిఖీ చేసి పెంచబడుతున్న మొక్కల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజూ నీళ్లు పోయాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది నిర్వహిస్తున్న డ్యూటీ నిర్వహణ విధానం తో పాటు సమయ పాలన పాటిస్తున్నారా ? నర్సరీ లో ఎంతమంది సిబ్బంది పని చేస్తారు? తదితర వివరాలను అడిగి తెలుసుకోని నర్సరీ లో పెంచబడే మొక్కల జాతులను అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి నర్సరీ లో ఉపయోగిస్తున పనిముట్ల సంబంధ వివరాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న గ్రీన్ షెడ్ ను విస్తరించి మొక్కలు అన్ని నీడలో ఉండేలా చూడాలని, అదనంగా సిబ్బందికి అవసరమగు పనిముట్లు కల్పించాలని హార్టికల్చర్ అధికారి రమేశ్ ను చరవాణిలో మేయర్ ఆదేశించారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

సోమవారం నడికూడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ 2 నిమిషాల మౌనాన్ని పాటించారు. అనంతరము రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి అంబేద్కర్‌ను అవమానిస్తూ,రాజ్యాంగాన్ని కించ పరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

## నేడు వాహనాల వేలం పాట

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

నేడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఇల్లందు నందు ఆటోలు 2, మోటార్ వెహికల్స్ 4, ట్రాలీ 1 మొత్తం ఏడు వాహనాలకు వేలం ప్రకటన జరగనుందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వేలం ప్రకటనలో పాల్గొనాలని కోరారు.

## మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్‌లను అందజేసిన సిపి







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన ఏ.ఎస్.ఐ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేష్ కుటుంబాలకు పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల89వేల920 రూపాయల చొప్పున చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, ఎ. ఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డా.అశ్విని తానాజీ వాఖేడే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిషరించాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాఖేడే అధికారులకు సూచించారు. సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు వచ్చాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమిషనర్ డా.అశ్వినీ తానాజీ వాఖేడేకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిషరించాలని కమిషనర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.....

1.ఇంజనీరింగ్....20
2.హెల్త్ %ఁ% సానిటేషన్.....07
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...17
4.టౌన్ ప్లానింగ్...52
5.మంచినీటి సరఫరా.......14
6.ఎలక్ట్రికల్.....02
7.జనరల్. ......03 మొత్తం = 115

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లక్ష్మా రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు రాజేశ్వర్, అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ డే



ముదిగొండ నీలగిరి వార్త ఏప్రిల్ 28.

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు, ఈ.సీ.సీ.ఈ డే 5ం పిల్లల్ని అంగన్వాడి నుండి ప్రైమరీ స్కూల్ కి సిద్ధం చేసి వారికి సర్టిఫికెట్లు మరియు అటెండెన్స్ అండ్ మెరిట్ కార్డ్స్ ఇచ్చారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్వైజర్ గోపమ్మ, ఏఎన్ఎం రత్నకుమారి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లోనూ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు షహనాజ్,శోభ, ఎలిశమ్మ మరియు పిల్లల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, పిడి హౌసింగ్ గణపతిలు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రజావాణి లోహా శాఖల వారీగా 136 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా



శాఖలకు సంబంధించిన 45 దరకాస్తులు స్వీకరించి, ఆయా దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించాలనిహా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.